క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండల పీఆర్టీయూ అధ్యక్షుడిగా మాలోత్ రవీందర్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా రవీంద్రకుమార్ ఎన్నికయ్యారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పొద్దుటూరి మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్ గౌడ్ సమక్షంలో మంగళవారం ఎన్నికలు నిర్వహించి, ఎన్నుకున్నారు. నాయకులు అమ్దాపూర్ సాయిలు, శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఫీజు మొత్తం ప్రభుత్వమే భరించాలి



నిజామాబాద్‌అర్బన్: గిరిరాజ్ కాలేజీలో పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు మొత్తం ప్రభుత్వమే భరించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం జీజీ కళాశాల ఎదుట వారు నిరసన తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యలు పరిష్కారం కాకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. నాయకులు రాజు, దేవిక, అఖిల, సుబుర్, నిదా, మేఘన, ప్రవీణ్, సంజీవ్, ఆకాష్, ఉమేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

హెచ్‌ఎం సస్పెన్షన్ సరికాదు

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగరశివారులోని బోర్గాం(పి) ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల అస్వస్థత ఘటనపై హెచ్‌ఎం సస్పెండ్ చేయడం సరికాదని పీఆర్టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవీందర్ నాయక్, రవీంద్ర కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంబంధం లేని విషయంలో హెచ్‌ఎంను సస్పెండ్ చేయడం సరికాదని, ఇలాంటి విధుల నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆర్థికసాయం అందజేత



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సలహదారుడు ఎండీ సిరాజుద్దీన్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. దీంతో బాధిత కుటుంబానికి తెలంగాణ ఫోటో, వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం మంగళవారం 1,45,000 చెక్కును అందజేసింది. సంఘ ప్రతినిధులు యేముల శ్రీనివాస్, మోహన్, బాస శ్రీనివాస్, నాసిర్ హసన్, సురేష్, మనోజ్, విజయ్ తదితరులు ఉన్నారు.

అక్రమ కేసులను వెనక్కి తీసుకోండి



సుభాష్‌నగర్: రైతు నాయకులపై కక్షపూరితమైన వైఖరి అవలంబిస్తూ అక్రమ కేసులు, నిర్బంధించడం, నియంతృత్వంగా వ్యవహరించడాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని ఎస్‌కేఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం వారు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏఐకేఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి దేవరాం మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రైతాంగం ఐక్యంగా పోరాటాలు చేస్తూ మోదీ ప్రభుత్వానికి బుద్ధిచెప్తామన్నారు. నాయకులపై పెట్టిన కేసులు వెనక్కి తీసుకోవాలని కోరారు. నాయకులు భాస్కర్, వెంకటేష్, రాజేశ్వర్, భూమయ్య, భాస్కర్, బాబన్న, కిషన్, అశోక్, పెద్ది వెంకట్రాములు, సాయాగౌడ్, గంగారాం, సాయిరెడ్డి, నజీర్, డి గంగాధర్ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలి



ఇందల్వాయి: మండలంలోని అన్సాన్‌పల్లి గ్రామ శివారులో భీముని ఆలయ నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని ఆదివాసి నాయక్‌పోడు కులస్తులు మంగళవారం తహసీల్దార్ వెంకట్ రావుకు వినతిపత్రం అందించారు. సంఘ ప్రతినిధులు బాకు గంగాధర్, శ్రీనివాస్, చింతూరి సుధాకర్, గంగారాం పాల్గొన్నారు.

నగరంలో దోమల బెడద



నగరంలోని రోడ్డు పక్కన పేరుకుపోయిన చెత్తాచెదారం



దుబ్బ రోడ్డులో అస్తవ్యస్తంగా ఉన్న మురికికాలువ

- ఫాగింగ్ చేపట్టని అధికారులు
- ఇబ్బందుల్లో నగరవాసులు

నిజామాబాద్‌నాగారం: నగరంలో దోమల బెడద తీవ్రమవుతుంది. ఆయా కాలనీల్లో డ్రైయినేజీలు సరిగా లేకపోవడంతో మురుగునీరు ఎక్కడికక్కడ రోజుల తరబడి నిలిచిపోతుంది. అలాగే మురుగుకాలువలను మున్సిపల్ సిబ్బంది అంతంమాత్రంగానే శుభ్రం చేస్తున్నారు. దీంతో పరిసరాలు అధ్వానంగా మారడంతోపాటు, దోమలు వృద్ధిచెందుతున్నాయి. దోమలను నివారించడానికి ఫాగింగ్ చేయించాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

నగరంలో 60 డివిజన్లు ఉన్నాయి. సుమారు 4లక్షల జనాభా ఉంది. ఒక్కో డివిజన్‌లో పదుల సంఖ్యలో కాలనీలున్నాయి. అలాగే చాలా కాలనీల్లో డ్రైయినేజీ వ్యవస్థ దారుణంగా ఉంది. మురుగునీరు సక్రమంగా ప్రవహించడం లేదు. ఎక్కడిక్కడే ఆగిపోతుంది. నగరంలోని చంద్రశేఖర్‌కాలనీ, సాయనగర్, గాయత్రినగర్, కోటగల్లీ, గౌతంగనర్, దుబ్బ, అర్సపల్లి, గాజులపేట్, పోచమ్మగల్లీ, వినాయక్‌నగర్, కంఠేశ్వర్ తదితర ప్రాంతాల్లో దోమల బెడద అధికంగా ఉంది.

రోగాలబారిన ప్రజలు..

దోమలను నివారించడానికి నగరంలోని కాలనీల్లో మున్సిపల్ సిబ్బంది ఫాగింగ్ చేయాల్సి ఉంటుంది. అయినా అధికారులు ఫాగింగ్ విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. ఉన్నతాధికారులు సైతం ఫాగింగ్‌ను మాములుగా తీసుకోవడంతో జోన్‌స్థాయి అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈక్రమంలో దోమల విజృంభనతో చాలామంది వ్యాధులకు గురికావడంతో ఆస్పత్రులకు పరుగులు తీస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి నగరంలో దోమల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.

> **ప్రతినిత్యం ఫాగింగ్ చేయించాలి..**
>
> నగరంలోని ఆయా డివిజన్‌లు, కాలనీల్లో దోమల నివారణకు ఖచ్చితంగా ప్రతినిత్యం ఫాగింగ్ చేయించాలి. ఫాగింగ్ చేయకపోవడంతో దోమలు పెరిగిపోతున్నాయి. ఫాగింగ్ సక్రమంగా చేస్తే దోమలు తగ్గే అవకాశం ఉంది. దోమలు తగ్గకపోవడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.
>
> – రమేష్, నగరవాసి

అవినీతిపరులను కఠినంగా శిక్షించాలి



నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

సుభాష్‌నగర్: జార్ఖండ్ కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు ధీరజ్ సాహు ఇంటి నుంచి రూ.350 కోట్ల నల్లధనాన్ని ఐటీశాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారని, ఇటువంటి అవినీతిపరులను కఠినంగా శిక్షించాలని బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి న్యాలం రాజు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం నగరంలోని పాత కలెక్టరేట్ చౌరస్తా నుంచి ఎన్టీఆర్ చౌక్‌లో వరకు నల్లజెండాలు పట్టుకుని నిరసన తెలియజేశారు. ఈసందర్భంగా న్యాలం రాజు మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీకి అత్యంత నమ్మకస్తుడైన ధీరజ్ సాహు ఇంట్లో పెద్దమొత్తంలో నల్లధనం బయటపడినా ఆయన స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ అంటేనే అవినీతి పార్టీ అని, వారికి దేశాన్ని దోచుకోవాలనే ఆలోచన తప్ప అభివృద్ధి గురించి ఆలోచన లేదన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అక్రమ సంపదతో గెలవాలని కాంగ్రెస్ పార్టీ చూస్తోందని ఆరోపించారు. భారత్ జోడో యాత్ర ధీరజ్ సాహు డబ్బులతోనే నిర్వహించారని, ఇది దొంగల యాత్ర అని అభివర్ణించారు. ధీరజ్ సాహుపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. నాయకులు నారాయణ యాదవ్, రాజశేఖర్‌రెడ్డి, శివప్రసాద్, దొంతుల రవి, ఇప్పకాయల కిషోర్, సందీప్, బుస్సాపూర్ శంకర్, మాస్టర్ శంకర్, గద్దం రాజు, పుట్ట వీరేందర్, చిరంజీవి, సాయి, పంచరెడ్డి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలను కలిసిన టీఎన్‌జీవోలు





అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్‌ను సన్మానిస్తున్న టీఎన్‌జీవో నాయకులు.. భూపతిరెడ్డిని సన్మానిస్తూ..

సుభాష్‌నగర్: నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్ భూపతిరెడ్డిని ఎంప్లాయీస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా శాలువా, పుష్పగుచ్ఛంతో ఎమ్మెల్యేలను సన్మానించారు. ఉద్యోగుల సమస్యలు, తదితర అంశాలు వారితో ప్రస్తావించారు. టీజీవో జిల్లా అధ్యక్షుడు సంగం అమృత్‌కుమార్, టీఎన్‌జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, సహాధ్యక్షుడు చిట్టి నారాయణరెడ్డి, కేంద్ర సంఘం బాధ్యులు పోల శ్రీనివాస్, సతీష్‌కుమార్, నాయకులు ఆకుల ప్రసాద్, జాన్ సుధాకర్, సంజీవయ్య, జాకీర్ హుస్సేన్, దినేష్ బాబు, మహేందర్, అతిక్ అహ్మద్, విశాల్, ఉమా కిరణ్, ప్రమోద్, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

జీడీఎస్‌ల సమస్యలు పరిష్కరించాలి





నగరంలోని హెడ్ పోస్టాఫీస్ ఎదుట సమ్మె చేస్తున్న తపాలా శాఖ ఉద్యోగులు.. డిచ్‌పల్లిలో..



ధర్పల్లిలో..

నిజామాబాద్ సిటీ/డిచ్‌పల్లి/ధర్పల్లి: తమ సమస్యలను పరిష్కరించాలని, టార్గెట్స్, మేళాల రూపంలో వేధింపులు నిలిపివేయాలని గ్రామీణ తపాలా ఉద్యోగులు(జీడీఎస్) డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం వారు నిజామాబాద్ ప్రధాన పోస్టాఫీస్ ఎదుట సమ్మె చేశారు. ఈ సందర్భంగా గ్రామీణ తపాలా ఉద్యోగుల యూనియన్ నిజామాబాద్ డివిజన్ అధ్యక్షుడు గంగారాం మాట్లాడుతూ.. గ్రామీణ తపాలా ఉద్యోగులకు 8 గంటల పని పెన్షన్‌తో సహా అన్ని ప్రయోజనాలను మంజూరు చేయాలని, సీనియర్ జీడీఎస్ ఉద్యోగులకు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరు చేసి ఆర్థిక ఉన్నతి కల్పించాలని అన్నారు. కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సు చేసిన బంచింగ్ అమలు చేయాలని, ఎస్‌డీబీఎస్‌కు, జీడీఎస్ కంట్రిబ్యూషన్ 10శాతం, డిపార్టుమెంట్ 10శాతం కంట్రిబ్యూషన్ ఇవ్వాలని, తాత్కలిక పెన్షన్ సౌకర్యం కల్పించాలని, రెగ్యూలర్ జీడీఎస్‌లు సెలవు పెట్టినప్పుడు వర్క్‌లోడ్‌తో సంబంధం లేకుండా సబ్‌స్టిట్యూట్‌ను అనుమతించాలన్నారు. ఇన్‌సెంటీవ్ కమీషన్ పద్ధతి రద్దు చేసి, జీడీఎస్‌లు చేసే ప్రతి పనిని వర్క్‌లోడ్‌కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు పరిష్కరించాలని ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర కమ్యూనికేషన్ మంత్రులకు ట్విటర్ పంపించామన్నారు. అలాగే డిచ్‌పల్లి, ధర్పల్లిలోనూ పోస్టల్ సిబ్బంది సమ్మె నిర్వహించారు. సిబ్బంది యోగేశ్వర్, ఖలీల్, అరీఫ్, అరుణ్‌కుమార్, నర్సిరెడ్డి, రాజన్న, నల్ల పండరినాథ్,కొయ్య రవి, సదానంద్, సింధుజ, ఆనందరావు, సత్యనారాయణ, లింగం తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి





సీపీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే సూర్యనారాయణగుప్తా.. మున్సిపల్ కమిషనర్‌కు..

ఖలీల్‌వాడి: నగరంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని, ఈ విషయంలో అన్ని విధాల సహకరిస్తామని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా తెలిపారు.

నగరంలోని సీపీ కల్మేశ్వర్‌ను మంగళవారం ఎమ్మెల్యే మర్యాద పూర్వకంగా కలసి, సన్మానించారు. ఈసందర్భంగా వారు నగర లా అండ్ ఆర్డర్‌పై చర్చించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, నాయకులు ఉన్నారు.

మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మంద మకరంద్‌ను మంగళవారం అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా, బీజేపీ కార్పొరేటర్లు మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు. అర్బన్‌లోని సమస్యలపై చర్చించారు. డ్రైయినేజీ వ్యవస్థ మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని కమిషనర్‌ను వారు కోరారు. అన్ని విధాలుగా సహకరిస్తామని వారు హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక





భూపతిరెడ్డిని కలిసిన రూరల్ కాంగ్రెస్ నాయకులు.. కాంగ్రెస్‌లో చేరిన నాయకులతో రూరల్ ఎమ్మెల్యే

నిజామాబాద్ రూరల్/సిరికొండ: మాజీ సీడీసీ (కెన్ డెవలప్ మెంట్ చైర్మన్) చైర్మన్ పట్వారీ లక్ష్మణ్ కుమారుడు బీఆర్‌ఎస్ నాయకుడు మహేందర్ మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆయనకు కాంగ్రెస్ కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు.

అలాగే సిరికొండ మండలంలోని జంగిలోడి తండా ఉపసర్పంచ్ రంభ, ఆమె భర్త బీఆర్‌ఎస్ నాయకుడు రవి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అంతకుముందు నగరంలోని ఎమ్మెల్యే భూపతిరెడ్డి నివాసంలో సిరికొండ మండలం, రూరల్ మండలం కాంగ్రెస్ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. నాయకులు శివాజీనాయక్, సలాంబిన్ అహ్మద్, అసద్‌బిన్ ఆమేర్, రాంరెడ్డి, అఖిల్‌యాదవ్, ఈర్లశేఖర్, బోతే అనిల్, మాణిక్యం, తొర్లికొండ సుదర్శన్ తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మికం...

భక్తిశ్రద్ధలతో లక్ష దీపోత్సవం



ధర్పల్లి: మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో ధర్మకర్త రాజ గంగారాం ఆధ్వర్యంలో మంగళవారం లక్ష దీపోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో దీపాలను వెలిగించారు. ఆలయంలో పూజలు నిర్వహించారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ



డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని కాశీ విశ్వనాథ ఆలయం ఆవరణలో మంగళవారం అయ్యప్పస్వామి వారి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం అయ్యప్ప పడిపూజ వైభవంగా నిర్వహించారు. పండితులు రాజేందర్ త్రిపాఠి శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప, గణపతి, సుబ్రమణ్యస్వామి విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భిక్ష (అన్నదానం) ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, గురుస్వాములు మణికంఠ లక్ష్మీనర్సయ్య, నర్సయ్య, వెంకటరమణ, గంగారెడ్డి, మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, పాలసాని శ్రీనివాస్, వాసు, ధర్మాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



విద్యార్థినిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ సంగీత

డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల విద్యార్థిని సుజాత జాతీయస్థాయి అండర్ -19 బాలబాలికల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సంగీత తెలిపారు. మంగళవారం కళాశాలలో సుజాతను స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నీరజారెడ్డి, పీఈటీ జోత్స్న, హౌస్ టీచర్ చెన్నకేశ్వరి, ప్రిన్సిపాల్ అభినందించారు. ఈనెల 13 నుంచి 16 వరకు మహారాష్ట్ర నాసిక్‌లో నిర్వహించే జాతీయ స్థాయి ఖోఖో పోటీలలో సుజాత పాల్గొంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

టీఎస్పీఎస్సీ చైర్మన్ రాజీనామాపై హర్షం

సుభాష్‌నగర్: టీఎస్పీఎస్సీ చైర్మన్ రాజీనామా చేయడంపై అక్షిత ఫౌండేషన్ చైర్మన్ సన్నీ రాపాక మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. టీఎస్పీఎస్సీని వెంటనే ప్రక్షాళన చేసి అన్ని రకాల పరీక్షలను తిరిగి నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. పరీక్షలను చిత్తశుద్ధితో నిర్వహించి, నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

బోధన్: పట్టణంలోని విజయసాయి హైస్కూల్‌లో మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆచన్‌పల్లి అధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చే శారు. క్లబ్ కోశాధికారి రాధాకృష్ణమూర్తి, ప్రతినిధులు గోపాల్‌రావు, శ్రీనివాస్‌రాజు, రామక్రిష్ణ, లక్ష్మికాంత్ రెడ్డి, ఐఆర్ చక్రవర్తి తదిత రులు పాల్గొన్నారు.

నగరానికి చేరుకున్న 'విజయ యాత్ర'



నిజామాబాద్ సిటీ: జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి విజయ యాత్ర మంగళవారం రాత్రి నగరంలోని గంగాస్థాన్ ఉత్తర తిరుపతి క్షేత్రానికి చేరుకుంది. ఈసందర్భంగా ఉత్తర తిరుపతి క్షేత్రంలో నేడు, రేపు జరుగనున్న కార్యక్రమాలలో స్వామివారు పాల్గొని, భక్తులకు ప్రవచనాలు, దర్శనం ఇవ్వనున్నారు.

మొక్కులు తీర్చుకున్న కాంగ్రెస్ నాయకులు



నిజామాబాద్ సిటీ: నగరంలోని శ్రీ శుభం కరోతి కల్యాణం గణేష్ ఆలయంలో ఇటీవల కాంగ్రెస్ నాయకులు తమ నాయకుడు భూపతిరెడ్డి గెలిస్తే 101 కొబ్బరికాయలు కొట్టి, అభిషేకం చేస్తామని మొక్కుకున్నారు. ఈక్రమంలో భూపతిరెడ్డి ఎమ్మెల్యేగా గెలవడంతో మంగళవారం ఆలయం వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మొక్కులను తీర్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కిసాన్ కేత్ జిల్లా అధ్యక్షుడు ముప్పా గంగారెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రూరల్ నియోజకవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందేలా దేవుడు దీవించాలని కోరుకున్నట్లు తెలిపారు. నాయకులు కంచెట్టి గంగాధర్, శేఖర్‌గౌడ్, అమృతపూర్ గంగాధర్ ఉన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,500	వెండి (కిలో)	76,000
22 క్యారెట్స్	57,627		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	180
	(కిలోకు)	లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	గాజరుగడ్డ	40	60
బెండకాయ	60	80	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	60	80	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	16	35
బీర్నిసుకాయ	50	80	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	50	గోబిపువ్వు	15	30
వంకాయ	20	40	బీట్‌రూట్	30	60
పాలకూర	40	60	కరివేపాకు	60	80
మెంతికూర	40	60	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-2 ఎక్స్ట్రా ఆర్డినరీ మెన్(తెలుగు)-10.00, 4.45, 7.35, 10.35; యానిమల్(తెలుగు)-1.00
- స్క్రీన్-3 హాయ్ నాన్న -10.10, 1.05, 7.45, యానిమల్(హిందీ)- 4.00, 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 ఎక్స్ట్రాఆర్డినరీమెన్(తెలుగు)-1.30, 10.00
- స్క్రీన్-2 యానిమల్(హిందీ)-10.00,6.00, 10.00; యానిమల్(తెలుగు)-2.00
- స్క్రీన్-3 సామ్ బహదూర్(హిందీ)-10.20, 4.15; వంకా(ఇంగ్లీష్)-1.30,7.25,10.10
- స్క్రీన్-4 యానిమల్(తెలుగు)-11.15,6.30; హాయ్‌నాన్న(తెలుగు)-3.15, 10.30

దేవి	హాయ్ నాన్న(తెలుగు)
నటరాజ్	యానిమల్(హిందీ)
లలితామహల్	యానిమల్(తెలుగు)
విజయ్	ఎక్స్ట్రా ఆర్డినరీ మెన్(తెలుగు)